జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948
జ్యోతి
# శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక
హైదరాబాద్, విజయవాడ ॥సంపుటి:1 ॥ సంచిక: 66॥ ఆదివారం ॥ 2-8-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-

02 ఆగస్టు 2026 - ఆదివారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - తె. 5:59 సూర్యాస్తమయం - సా. 6:45 తిథి చవితి రా. 11:12 వరకు తరువాత పంచమి సంస్కృత వారం భాను వాసరః నక్షత్రం పూర్వాభాద్ర రా. 9:24 వరకు తరువాత ఉత్తరాభాద్ర యోగం అతిగండ రా. 10:24 వరకు కరణం బవ ఉ. 11:12 వరకు భాలవ రా. 11:12 వరకు వర్జ్యం లేదు దుర్ముహూర్తం సా. 5:03 నుండి సా. 5:54 వరకు రాహుకాలం సా. 5:09 నుండి సా. 6:45 వరకు యమగండం మ. 12:22 నుండి మ. 1:58 వరకు గుళికాకాలం మ. 3:33 నుండి సా. 5:09 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:23 నుండి తె. 5:11 వరకు అమృత ఘడియలు మ. 1:19 నుండి మ. 2:58 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:56 నుండి మ. 12:47 వరకు గమనిక: “o” అనగా మరుసటి రోజున



# ఉత్తరాంధ్ర అభివృద్ధికి..



# కొత్త రన్‌వే..

## స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి కీలకమైన రోజు


### నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయి

### చంద్రబాబు విజన్‌తో ఎపి అభివృద్ధిలో పరుగెడుతోంది

### 12 ఏళ్లలో దేశంలో కొత్తగా 166 విమానాశ్రయాలు నిర్మించాం

### భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభించిన మోడీ

స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించారు.



విజయనగరం,ఆగస్ట్1: అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. ’ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయన్నా రు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొం దిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు చేస్తున్నా. 13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితోపాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం’ అని పేర్కొన్నారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశా రు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధు రానుభూతికి లోనయ్యా. అభివృద్ధిలో రికార్డులతో పాటు థింసా నృత్యం కూడా రికార్డు సృష్టించింది. ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం. చంద్రబాబు తరువాయి 2 వ పేజీలో..




## కొత్త శిఖరాలకు తెలంగాణ

# ఆర్థికాభివృద్ధి

### తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిక

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొ న్నారు. 2025-26 ఆర్థిక సంవ త్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ.38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు.

హైదరాబాద్,ఆగస్ట్1: దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ.. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి కారణంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విధానపరమైన పాలన, పారదర్శక నిర్ణయాలు, పెట్టుబడులకు అను కూల వాతావరణం వల్ల తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగుతోందని రేవంత్ రెడ్డి తరువాయి 2 వ పేజీలో..

# లష్కర్ బోనాలకు సర్వం సిద్ధం



### ఉజ్జయిని మహంకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తి

### సర్వాంగసుందరంగా ఆలయం ముస్తాబు


సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి (లష్కర్) బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. చారిత్రాత్మక అమ్మవారి ఆలయం విద్యుత్ దీపాలంకరణలు, పూలమాలలతో సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు.

హైదరాబాద్, ఆగస్టు 1: ఆలయా నికి వచ్చే భక్తులు సులభంగా అమ్మవారిని దర్శిం చుకునేందుకు వీలుగా 6 క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. బోనాలతో వచ్చే మహిళా భక్తుల కోసం 2 క్యూ లైన్లు, సాధారణ తరువాయి 2 వ పేజీలో..

### జూలైలో తెలంగాణకు రికార్డు స్థాయిలో

# రూ.7,865 కోట్ల వాణిజ్య పన్నుల వసూళ్లు

### రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నెలవారీ వసూళ్లు



తెలంగాణ రాష్ట్రం జూలై 2026లో వాణిజ్య పన్నుల వసూళ్లలో చరిత్ర సృష్టించింది. ఒక్క నెలలోనే రూ.7,865 కోట్ల పన్ను ఆదాయాన్ని నమోదు చేసి రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నెలవారీ వసూళ్లను సాధించింది. ఆర్థిక కార్యకలాపాల విస్తరణ, పన్ను చెల్లింపుదారుల సహకారం, పన్ను ఎగవేతపై కఠిన చర్యల ఫలితంగానే ఈ ఘనత సాధ్యమైందని వాణిజ్య పన్నుల కమిషనర్ ఎం. రఘునందన్ రావు తెలిపారు.

హైదరాబాద్, ఆగస్టు 1 :మీడియాతో మాట్లాడిన ఆయన వివరాల ప్రకారం, 2025 జూలైలో నమోదైన రూ. 6,624 కోట్లతో పోలిస్తే ఈ ఏడాది జూలైలో 19 శాతం అధిక వసూళ్లు నమోదయ్యాయి. అలాగే 2026 ఏప్రిల్‌లో తరువాయి 2 వ పేజీలో...

# ఒకే రోజులో 2.20 లక్షల లావాదేవీలు

### మీ సేవకు కొత్త రికార్డు



తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ సేవల వేదిక మీ సేవ (MeeSeva) జూలై 31న ఒకే రోజులో 2,20,172 లావాదేవీలు నమోదు చేసి సరికొత్త రికార్డు సృష్టించిందని రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు.

హైదరాబాద్, ఆగస్టు 1 :శనివారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ, ఈ రికార్డు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ సేవలపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నా రు. మీ సేవను మరింత బలోపేతం చేయడం, సేవల పరిధిని విస్తరిం చడం, ప్రజలు మరింతగా (మిగతా 2వ పేజీలో)



# గ్రామాల అభివృద్ధికి ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలందరూ ఐక్యంగా కృషి చేయాలని రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం నల్గొండ జిల్లా నల్గొండ, తిప్పర్తి మండలాల్లో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. నల్గొండ మండలంలోని చిన్న సూరారం గ్రామ పంచాయతీ పరిధిలోని పావురాలగూడెంలో రూ.1.35 కోట్ల వ్యయంతో నిర్మించిన పీడబ్ల్యూడీ రహదారిని ఆయన ప్రారంభించారు. అనంతరం చిన్న సూరారం, పెద్ద సూరారం, చందనపల్లి గ్రామాల్లో ప్రజలతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు.

నల్గొండ, ఆగస్టు 1 :ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రైస్ మిల్లులు, గోదాములు, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు చిన్న తరహా వ్యాపారాలు చేపట్టి, రైస్ మిల్లులను నిర్వహిస్తూ స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. ఆగస్టు 15న చిన్న సూరారం మహిళా సంఘాలకు రూ. 3 కోట్ల బ్యాంకు రుణాలు, పెద్ద సూరారం సంఘాలకు రూ. 2. 5 కోట్లు, చందనపల్లి సంఘాలకు రూ. 1. 5 కోట్ల రుణ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. చిన్న సూరారం, పెద్ద సూరారం గ్రామాల మధ్య 5 నుంచి 10 ఎకరాల భూమిని గుర్తించి గోదాం లేదా రైస్ మిల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పావురాలగూడెంలో కొత్త చౌకధరల దుకాణాన్ని మంజూరు చేస్తూ వెంటనే డీలర్‌ను నియమించాలని సూచించారు. గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ భవనాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను (మిగతా 2వ పేజీలో)

## నేటి రాశి ఫలాలు

మేషం: స్వల్ప అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. వృత్తి వ్యాపారాల్లో ఊహించని అవరోధాలు కలుగుతాయి. ఉద్యోగస్తులకు అదనపు పనిభారం ఉంటుంది. నిరుద్యోగుల శ్రమ వృధాగా మిగులుతుంది. ఆర్థికంగా ఆశించిన ఫలితాలు ఉండవు.

వృషభం: చిన్ననాటి మిత్రుల ఆగమనం ఆనందం కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలలో నూతన ఒప్పందాలు చేసుకుంటారు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగస్తులకు జీతభత్యాల విషయంలో శుభవార్తలు అందుతాయి. జీవిత భాగస్వామితో దైవ దర్శనాలు చేసుకుంటారు.

మిధునం: ఉద్యోగాలలో మీ పనితీరుతో అందరిని ఆకట్టుకుంటారు. స్నేహితుల సహాయంతో ఋణ సమస్యల నుండి బయటపడతారు. సోదరులతో వివాదాలు పరిష్కారమౌతాయి. వృత్తి వ్యాపారాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. నిరుద్యోగులకు నూతన అవకాశాలు అందుతాయి.

కర్కాటకం: వృత్తి వ్యాపారాలు మరింత నిరుత్సాహ పరుస్తాయి. చేపట్టిన కార్యక్రమాలు మందకొడిగా సాగుతాయి. కుటుంబ వ్యవహారాలలో తొందరపాటు నిర్ణయాలు చెయ్యడం మంచిది కాదు. ఉద్యోగ వాతావరణం అంతగా అనుకూలించదు. సంతాన ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి.

సింహం: నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు. సన్నిహితులతో మాటపట్టింపులు తప్పవు. వృధా ఖర్చుల విషయంలో పునరాలోచన చెయ్యాలి. కుటుంబ సభ్యుల ప్రవర్తన ఆందోళన కలిగిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో బాధ్యతలు పెరగటం వలన తగినంత విశ్రాంతి లభించదు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

కన్య: అనుకున్న పనులు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. సమాజంలో గౌరవ మర్యాదాలు పెరుగుతాయి. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. వ్యాపారానికి నూతన పెట్టుబడులు అందుతాయి. వృత్తి ఉద్యోగాలలో పని ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది. చాలాకాలంగా వేదిస్తున్న సమస్యలు నుండి బయటపడతారు.

తుల: నేత్ర అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదు. గృహమున కొందరి ప్రవర్తన మానసిక అశాంతి కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాలలో లాభాలు అందుకోవడానికి మరింత కష్టపడాలి. ఉద్యోగ విషయాల్లో అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.

వృశ్చికం: ఆదాయ మార్గాలు సంతృప్తి కలిగిస్తాయి. ఇంటాబయట అనుకూల వాతావరణం ఉంటుంది. కుటుంబ సభ్యుల సహకారంతో ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తిచేస్తారు. వృత్తి వ్యాపారాలలో నూతన పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలు ఉన్నపటికీ సమర్థవంతంగా పనులు పూర్తిచేస్తారు.

ధనస్సు: సోదరులతో స్థిరాస్తి వివాదాలు చికాకు పరుస్తాయి. వృత్తి వ్యాపారాలలో మరింత నిరుత్సాహ వాతావరణం ఉంటుంది. నిరుద్యోగులకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారిస్తారు. వాహన ప్రయాణాలలో జాగ్రత్త వహించడం మంచిది.

మకరం: ముఖ్యమైన పనులలో అప్రయత్న కార్యసిద్ధి కలుగుతుంది. నూతన వాహన కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి వ్యాపారాలు పుంజుకుని మరింత ముందుకు సాగుతాయి. ధన వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. ఉద్యోగస్తులకు అధికారుల అనుగ్రహంతో అనుకూల మార్పులు చోటుచేసుకుంటాయి.

కుంభం: నిరుద్యోగుల కలలు సాకరమౌతాయి.చిన్ననాటి మిత్రుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. భూ క్రయ విక్రయాలు అనుకూలంగా సాగుతాయి. వ్యాపారాలలో మరింత ఉత్సాహంగా పని చేసి లాభాలు అందుకుంటారు. చేపట్టిన పనులు అప్రయత్నంగా పూర్తవుతాయి.

మీనం: ముఖ్యమైన వ్యవహారాలు వాయిదా వెయ్యడం మంచిది. బంధు మిత్రులతో అకారణ వివాదాలు కలుగుతాయి. నూతన వ్యాపారాలకు పెట్టుబడులు పెట్టే విషయంలో పునరాలోచన చెయ్యడం మంచిది. ఉద్యోగస్తులకు సహోద్యోగులతో మాటపట్టింపులు ఉంటాయి. వృధా ఖర్చులు పెరుగుతాయి.





# ఉత్తరాంధ్ర అభివృద్ధికి.. కొత్త రన్‌వే

మొదటి పేజీ తరువాయి

విజన్‌కు హృదయపూర్వక అభినందనలు. భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా పనిచేస్తుంది. ఈ ఎయిర్‌పోర్టు.. ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు కొత్త లాంచ్‌పాడ్‌లా పనిచేస్తుంది. గతంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒక్క కుటుంబం పేర్లే ఉండేవి. అయోధ్యలో ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం. 2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి. మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి. సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని చేరువ చేశాం. విమానం ఎక్కాలన్న పేద, మధ్యతరగతి కలలు సాకారం చేశాం. తమ ప్రాంతం నుంచే విమానం ఎక్కేలా కొత్త అనుభూతి తీసుకొస్తు?న్నాం. ఉడాన్ ద్వారా దేశ విమానయానరంగంలో పెనుమార్పులు వచ్చాయి.దేశంలో బ్లూ ఎకానమీ అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నాం. మూలపేట, రామాయపట్నంలో కొత్త పోర్టులు నిర్మిస్తున్నాం. పోర్టుల అభివృద్ధితో పాటు హైవే ఎక్స్‌ప్రెస్‌లు సరికొత్త వేగాన్ని అందిస్తున్నాయి. ఏపీలో రూ.లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ భవిష్యత్తు వైపు చూస్తారు. సాఫ్ట్‌వేర్, ఐటీ సెక్టార్‌లో తెలుగువాళ్లకు మంచి పేరుంది. దేశ, విదేశాల్లో తెలుగువాళ్లు తమ సత్తా చాటుతున్నారు. ప్రతిభావంతులైన యువత సామర్థ్యం దేశానికి ఉపయోగపడాలి. చంద్రబాబు సారథ్యంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారుతోంది. ప్రపంచంలో అనేక ప్రముఖ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఏపీలో గ్రోత్ ఎకో సిస్టం నిర్మిస్తున్నాం. సెమీకండక్టర్, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయి. కేంద్రం.. నక్కపల్లిలో భారీ ఫార్మా కంపెనీ నిర్మిస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే డబుల్ స్పీడ్‌తో ఏపీ అభివృద్ధి' అని మోదీ తెలిపారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సెమీకండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్ తొలిదశకు శ్రీకారం చుట్టారు. రూ.468 కోట్ల వ్యయంతో సెమీకండక్టర్ ప్రాజెక్టును ప్రారంభించారు. కర్నూలు జిల్లాలో 4 రెన్యువబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.5,550 కోట్ల వ్యయంతో పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ ప్రారంభించారు. రూ.3,547 కోట్ల వ్యయంతో కర్నూలు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, అనంతపురం, కర్నూలులో రూ.823 కోట్ల వ్యయంతో.. చేపట్టిన సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ పథకం ప్రారంభించారు. రూ.27 కోట్లతో పెంచలకోన-ఎర్రపాడు హైలెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. రూ.763 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-4, రూ.933 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-5 ప్రారంభించారు. రూ.160 కోట్లతో తాడిపత్రి 4 లేన్ బైపాస్ నిర్మాణానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## భోగాపురం క్రెడిట్ మాదే

అమరావతి, ఆగస్టు 1 భోగాపు రం అల్లూరి సీతారామరాజు అంత ర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించిన నేపథ్యంలో వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఈ ప్రాజెక్టు సాకారమవ్వడం పట్ల ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోనే ఈ ప్రాజెక్టుకు బలమైన పునాది పడిందని పార్టీ పేర్కొంది.



భోగాపురం విమానాశ్రయాన్ని కల నుంచి నిజం చేసే దిశగా తీసుకెళ్లిన నాయకత్వం జగన్ ప్రభుత్వానిదేనని వైసీపీ తెలిపింది. ప్రాజెక్టు అమలులో తమ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని పేర్కొంటూ, ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎలాంటి పాత్ర లేకుండానే మొత్తం ఘనతను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించింది.

జగన్ ప్రభుత్వ హయాంలోనే విమానాశ్రయం కోసం సుమారు రూ.1,200 కోట్ల వ్యయంతో భూసేకరణ పూర్తి చేశామని వైసీపీ వెల్లడించింది. నిర్వాసిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, ప్రాజెక్టు అమలుకు అవసరమైన కీలక చర్యలను తమ ప్రభుత్వమే చేపట్టిందని పేర్కొంది. విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన పర్యావరణ, విమానయాన శాఖల అనుమతులను కూడా జగన్ ప్రభుత్వ హయాంలోనే వేగంగా సాధించామని వైసీపీ తెలిపింది. అలాగే విమానాశ్రయానికి అనుసంధానంగా అవసరమైన రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వమే శ్రీకారం చుట్టిందని పేర్కొంది.

ఈ ప్రాజెక్టు విజయానికి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర లేదని వైసీపీ విమర్శించింది. భోగాపురం విమానాశ్రయ అభివృద్ధిలో తమ ప్రభుత్వ కృషిని ప్రజలు గుర్తుంచుకుంటారని పార్టీ పేర్కొంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక ఘట్టమని పేర్కొంటూనే, ప్రాజెక్టు రూపకల్పన, భూసేకరణ, అనుమతుల ప్రక్రియలో తమ ప్రభుత్వం చేసిన కృషికి తగిన గుర్తింపు ఇవ్వాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

## లష్కర్ బోనాలకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

దర్శనం కోసం 2 జన రల్ లైన్లు, ప్రముఖులు, వీఐపీల కోసం 2 వీఐపీ లైన్లు అందుబాటులో ఉంటాయి. జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం తో పాటు పరిసర ప్రాంతాలను కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు హైదరాబాద్ జలమండలి ఆధ్వర్యంలో 5 వాటర్ క్యాంపులను ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్య సేవల కోసం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 3 మెడికల్ క్యాంపులను అందుబాటులో ఉంచారు. బోనాల జాతర నేపథ్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో రెండు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయి. వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించనున్నారు. ఆలయానికి దాదాపు 500 మీటర్ల దూరంలో ప్రత్యేక పార్కింగ్ స్లాట్లను ఏర్పాటు చేశారు. వాహనాలను పార్కింగ్ స్థలాల్లోనే నిలిపివేసి, కాలినడకన ఆలయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.


## రూ.7,865 కోట్ల వాణిజ్య పన్నుల వసూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆధారిత పన్ను పరిపాలన అమలు వంటి అంశాలు ఈ రికార్డు వసూళ్లకు దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు. జూలైలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) క్లెయిమ్‌లకు పాల్పడిన పన్ను చెల్లింపుదారులను గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 165 మంది పన్ను చెల్లింపుదారుల జీఎస్టీ నమోదులను సస్పెండ్ చేసి, సుమారు రూ.300 కోట్ల మేర నకిలీ పన్ను క్రెడిట్ బదిలీని అడ్డుకున్నట్లు వెల్లడించారు.జూలై నెలలో 4,61,276 మంది పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేసి పన్నులు చెల్లించినందుకు కమిషనర్ కృతజ్ఞత లు తెలిపారు. భవిష్యత్తులోనూ పారదర్శకమైన, సమర్థ వంతమైన, పన్ను చెల్లింపుదారులకు అనుకూలమైన పన్ను వ్యవస్థను కొనసాగిస్తూనే, ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగవేసే వారిపై కఠిన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## రూ.200 తగ్గిన కమర్షియల్ సిలిండర్ ధర

హైదరాబాద్, ఆగస్టు 1: 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరను ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎం సీలు) రూ.200కుపైగా తగ్గించాయి. తాజా ధర లు శనివారం నుంచి అమల్లోకి వచ్చాయి. అయి తే గృహ వినియోగదారులు ఉపయోగించే 14. 2 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి



మార్పు చేయలేదు. తాజా సవరణ ప్రకారం ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్‌పై రూ.202, కోల్‌కతాలో రూ.209 వరకు తగ్గింది.దీంతో కోల్‌కతాలో ఒక్కో వాణిజ్య సిలిండర్ ధర రూ.2,872.50కు చేరింది. హైదరాబాద్‌లో రూ.206 తగ్గి రూ.2,985గా ఉంది. ఇతర ప్రధాన నగరాల్లో కూడా దాదాపు ఇదే పరిధిలో ధరలు తగ్గించినట్లు ఓఎంసీలు వెల్లడించాయి. ఈ నిర్ణయంతో హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపార సంస్థలపై ఇంధన భారం కొంత తగ్గనుంది. ఇటీవల పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావంతో అంతర్జాతీయ ఇంధన ధరలు పెరగడంతో వాణిజ్య ఎల్పీజీ ధరలు పలుసార్లు పెరిగాయి. ఇప్పుడు ప్రపంచ ఇంధన మార్కెట్లు క్రమంగా స్థిరపడుతుండటంతో ఓఎంసీలు ధరలను తగ్గించాయి.

## గ్రామాల అభివృద్ధికి ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. మహిళా సంఘాలకు గరిష్ఠ స్థాయిలో బ్యాంకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించిన మంత్రి, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని మహిళలకు సూచించారు. రాష్ట్రంలో ఎవరూ గుడిసెల్లో నివసించకుండా ఉండాలనే లక్ష్యంతో ఒక్కో ఇందిరమ్మ ఇంటిని రూ.5 లక్షల వ్యయం తో ప్రభుత్వం నిర్మిస్తోందని తెలిపారు. తొలి విడతలో ఇళ్ల పంపిణీ పూర్తయిందని, రెండో విడతలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. సొంత ఇంటి స్థలం ఉన్న అర్హులకూ ఇళ్లు నిర్మించి అందజేస్తామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నామని, రాష్ట్రంలో 3.25 కోట్ల మంది ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రూ.20 వేల కోట్ల అంచనా వ్యయంతో ఆర్‌అండ్‌బీ రహదారుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇకపై ప్రతి వారం ఒక రోజు గ్రామాల పర్యటనకు కేటాయిస్తానని, ప్రతి ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి అభివృద్ధి పనులను సమీక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఒకే రోజులో 2.20 లక్షల లావాదేవీలు

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

దేశంలోనే ప్రభుత్వ ఆన్‌లైన్ సేవల వేదికల్లో మీ సేవ అగ్రస్థానంలో నిలిచిందని, ఎటువంటి అంతరాయం లేకుండా అత్యధిక లావాదేవీలను విజయవంతంగా నిర్వహించిందని మంత్రి చెప్పారు. సాధారణంగా రోజుకు 70 వేల నుంచి 80 వేల వరకు లావాదేవీలు నమోదవుతాయని, అయితే జూలై 31న ఒక్కరోజే 2.20 లక్షలకు పైగా లావాదేవీలు నమోదు కావడం విశేషమని పేర్కొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ కార్డు దరఖాస్తులు, రవాణా శాఖ సేవలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు అత్యధికంగా వినియోగించబడిన సేవలుగా మంత్రి వెల్లడించారు. మీ సేవ పనితీరును మెరుగుపరచడం, కొత్త సేవలను అందుబాటులోకి తేవడం, ప్రజా అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరించడం, సాంకేతిక మౌలిక వసతులను బలోపేతం చేయడం వల్లే ఈ రికార్డు సాధ్యమైందని ఆయన తెలిపారు. పౌరులకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు మీ సేవను నిరంతరం ఆధునీకరిస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మీ సేవ కేంద్రాల ద్వారా ఎటువంటి అంతరాయం లేకుండా సేవలు అందించేందుకు కృషి చేసిన మీ సేవ నిర్వాహకులు, సాంకేతిక బృందాలను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు

# శ్వేత సంపాదకీయం

ఆదివారం 2-8-2026

## ఉత్తరాంధ్రకు మణిహారం భోగాపురం!

పోర్టులు, ఎయిర్‌పోర్టులు, సువిశాల సముద్రతీరం కలిగి ఉండడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కలసి వచ్చే అంశం. రోడ్లు గ్రామాలను అనుసంధానిస్తే, రైల్వేలు పరిశ్రమలను కలుపుతాయి. ఓడరేవులు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరిస్తే, విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి అవకాశాలను ముంగిట్లోకి తీసుకొస్తాయి. నేటి గ్లోబల్ ఎకానమిలో అంతర్జాతీయ స్థాయి ఏవియేషన్ రవాణా వ్యవస్థ ఉంటేనే విదేశీ పెట్టుబడులు, పర్యాటకం, పారిశ్రామిక ఎగుమతులు, రియల్ ఎస్టేట్, ఉద్యోగావకాశాలు విస్తరిస్తాయి. దీంతో అభివృద్ది వేగంగా సాగడానికి దోహదపడుతుంది. ఎపిలో అనేక సహజ వనరులు ఉన్నప్పటికీ గతంలో నిర్లక్ష్యం చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక అనేక రంగాల్లో అభివృద్ది కళ్లకు కనిపిస్తోంది. ఓ వైపు భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వచ్చింది. ప్రధాని మోడీ దీనిని ప్రారంభించడం ద్వారా ఉత్తరాంధ్ర కు గేట్‌వేను తెరిచారు. అమరావతలి రాజధాని నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోంది. అలాగే పోలవరం పూర్తి కావస్తోంది. ఇవన్నీ నిజానికి జగన్ హచయాంలోనే పూర్తి కావాల్సిన ప్రాజక్టులు. కానీ జగన్ నిర్లక్ష్యం కారణంగా వీటిని పక్కన పెట్టారు. మనమెంతకాలం ఉ ంటామన్నది పక్కన పెట్టి అభివృద్దిలో మనదైన ముద్ర వేస్తే చిరకాలం ప్రజలు గుర్తుంచుకుంటారు. దశాబ్దాలుగా విశాఖపట్నం ఉత్తరాంధ్రకు ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నా, ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం కాదు. ఇది నావల్ డాక్ వారి విమానాశ్రయం కావడంతో చంద్రబాబు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయా నికి నిర్ణయించారు.

విశాఖ పట్టణానికి ఇది దగ్గరగా ఉండడ, ఉత్తరాంధ్రకు కూడా కలసి వచ్చే అంశం. విశ్శాఖ పూర్తిస్తాయి విమానాశ్రయం కాకపోవడంతో ప్రముఖ ఎయిర్‌లైన్స్ సంస్థలు విశాఖకు తగినన్ని సర్వీసులు నడపలేక పోయాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా, వైద్యం, విద్య పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న వేళ, ఒక పూర్తిస్థాయి పౌర అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఏర్పడింది. అందుకే ఎపి విభజన తరవాత చంద్రబాబు భోగాపురం కోసం నిర్ణయించారు. 2014లో విశాఖ సమీపంలోని భోగాపురాన్ని గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి అనువైన ప్రాంతంగా గుర్తించారు. 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కేవలం విమానాశ్రయమే కాకుండా ఏరోసిటీ, విమానాల మరమ్మతులు, పైలట్ శిక్షణ కేంద్రాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా దీనిని డిజైన్ చేశారు. భూసేకరణ చేపట్టి, ఇళ్లు కోల్పోయిన 390 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు ప్రత్యేక కాలనీలు నిర్మించారు. అన్నింటికి మించి రామ్మోహన్ నాయుడును ఎన్‌డిఎలో పౌర విమానయాన శాఖ మంత్రిగా నియించయుకోవడం ద్వారా పనులు చకచకా చేయించుకోగలిగారు. చంద్రబాబు సిఎంగా కొనసాగివుంటే 2019లోనే ఇది పూర్తయ్యేది. దాదాపు 12 ఏళ్ల తరవాత మళ్లీ రెండోదఫా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక భోగాపురం వేగం పుంజుకుని చకచకా పనులు పూర్తి చేసుంది. ఇలా చరిత్రలో 2026 ఆగస్టు 1 నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, భోగాపురంలో నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయడం విశేషం. సాధారణంగా విమానాశ్రయాలు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. కానీ కొన్ని ప్రాజెక్టులు మాత్రమే ఒక ప్రాంత ఆర్థిక రూపురేఖలను పూర్తిగా మార్చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సరిగ్గా అటువంటి ప్రాజెక్టే!ం

మౌలిక సదుపాయాల కల్పన ఏ ప్రాంత ఆర్థికాభివృద్ధికైనా పునాది వంటిది. ఈ ఆలోచనా సరళితోనే కూటమి ప్రభుత్వం భోగాపురం విమానాశ్రయాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దింది. నిజానికి ఇది 2019లోపే పూర్తయి వుంటే పరిస్తితి మరోలా ఉండేది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ మౌలిక వసతుల విప్లవంలో భోగాపురం ప్రాజెక్టు ఒక మచ్చుతునక! జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అనుసంధానం ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలో ఇది మరో చరిత్రాత్మక విజయం. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భోగాపురం అనేది కేవలం ఒక కనెక్టివిటీ మాత్రమే కాదు. ఆత్మవిశ్వాసానికి, సరికొత్త అవకాశాలకు, ఉన్నత ఆశయాలకు సంకేతం. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు, పారిశ్రామిక ఆవిష్కరణలకు ఉ త్తరాంధ్ర ఇప్పుడు చిరునామాగా నిలవనుంది. 2024లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఈ ప్రాజెక్టు మళ్లీ శరవేగంగా పట్టాలెక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించగా, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్షేత్రస్థాయిలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రాత్రింబవళ్లు పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.4,700 కోట్ల భారీ వ్యయంతో 2,700 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే అత్యంత ఆధునిక గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులలో ఒకటి. ఇక్కడ నిర్మించిన 3.8 కిలోమీటర్ల సుదీర్ఘ 'కోడ్ 4ఈ' రన్‌వే ద్వారా భారీ అంతర్జాతీయ విమానాలు కూడా సునాయాసంగా ల్యాండ్ అవుతాయి. ప్రాథమికంగా ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా ఈ టెర్మినల్ రూపుదిద్దుకుంది. ప్రకృతి విపత్తులను సైతం తట్టుకునేలా అత్యున్నత ప్రమాణాలతో దీనిని నిర్మించారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి ర ఆవడంతో ఉత్తరాంధ్రలోని ఫార్మా, సీఫుడ్, పండ్లు, పూలు, వస్త్ర పరిశ్రమల ఎగుమతులకు అవకాశాలు పెరగడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

# భద్రాచలం వద్ద నిలకడగా గోదావరి

### 56 అడుగులకు చేరిన నీటిమట్టం.. అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల



భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్1: భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం నిలకడగా ఉంది. శనివారం ఉదయం 11 గంటల నుంచి 56 అడుగుల వద్ద నిలకడగా ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. నీటిమట్టం స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరోవైపు భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాల్లోని రహదారుల పైకి వరద నీరు చేరాయి. దీంతో భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం, వి.ఆర్ పురం, వేలేరుపాడు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలతో భద్రాద్రి కొత్తగూడెం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గోదావరి నీటిమట్టం 55.90 అడుగులకు చేరింది. దాదాపు 15,84,657 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం గోదావరి వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరోవైపు భద్రాచలం గోదావరి వరదలపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో మాట్లాడారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాచలంలోకి వరద నీరు రాకుండా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గోదావరి వరదలపై ఉన్నతాధికారుల తో ఎప్పటికప్పుడు పరిస్థితిని మంత్రి సమీక్షించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

ఇకపోతే భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చి, రెండు రోజుల వ్యవధిలోనే సుమారు 50 అడుగులు దాటి ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి 53 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం శనివారం ఉదయానికి 55.1 అడుగులకు పెరిగింది. దీంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. భద్రాచలం-వెంకటాపురం మార్గంలో రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో భద్రాద్రి ఏజెన్సీలోని వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇక, చర్ల మండలం వీరాపురం ఇసుక ర్యాంపును గోదావరి వరద చుట్టుముట్టింది. అక్కడి గోదావరి పాయలోని ఇసుక ర్యాంపులో లారీ డ్రైవర్లతోపాటు 46 మంది ర్యాంపు సిబ్బంది చుక్కుకుపోయారు. లారీలు కూడా అందులోనే ఉన్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు.. రెస్క్యూ బృందాలను రంగంలోకి దింపారు. ఆ బృంద సభ్యులు యంత్రాలు, తెప్పలపై వెళ్లి ర్యాంపు సిబ్బందిని, డ్రైవర్లను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అయితే, ర్యాంపు సిబ్బందిని రక్షించేందుకు తెప్పపై వెళ్తున్న చర్ల సీఐ రాజువర్మకు తృటిలో ప్రమాదం తప్పింది.

వరదలో కొద్దిదూరం వెళ్లాక తెప్ప తిరబడింది. దీంతో సీఐ చాకచక్యంగా అదే తెప్పను పట్టుకొని సురక్షితంగా ఒడ్డుకు చేరారు. అయితే, గోదావరి వరదల నేపథ్యంలో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బలగాలను ఉన్నతాధికారులు రంగంలోకి దింపారు. భద్రాద్రి కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్‌రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట సహా ఇతర ఉన్నతాధికారులందరూ భద్రాచలంలోనే ఉండి వరద ఉధృతిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. పరీవాహకంలో ఉన్న పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో 49 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. గోదావరి వరదల కారణంగా భద్రాచలం-వెంకటాపురం మార్గంలో వివిధ గ్రామాల్లోకి, రహదారులపైకి వరద నీరు చేరింది. దీంతో ఆయా ప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. పలు గ్రామాల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సేవలందిస్తున్నాయి.




# ఎర్రబస్సు కాదు.. ఎయిర్ బస్సులు వాలుతాయ్

### భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవంలో రామ్మోహన్ .. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలిచ్చారన్న లోకేశ్

విజయనగరం,ఆగస్ట్1:ప్రపంచం మొత్తం ఇప్పుడు ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్ర విమాన యానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్ మాట్లాడుతూ... యువతకు ఉద్యోగావకాశాలు పెరగబోతున్నాయన్నారు. ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ సింహద్వారమని చెప్పుకొచ్చారు. ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం మారనుందని తెలిపారు. ఎర్రబస్సు కూడా తిరగని ప్రాంతమని కొందరు హేళన చేశారని కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కళ్లు తెరిచి చూడండి.. ఎయిర్‌బస్సు తిరిగే ప్రాంతమైంది' అని తెలిపారు. ఉ త్తరాంధ్రలో ప్రతి ఇంటి పండుగ ఇది అని అన్నారు. మన్యం వీరుడు అల్లూరి పేరు ప్రపంచం మొత్తం మార్మోగుతోందని తెలిపారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ప్రధాని మోదీది అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కొనియాడారు. ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు మోదీ. సీఎం చంద్రబాబు నాయకత్వంలో విజన్ 2047, ప్రధాని మోదీ సారథ్యంలో వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం అని రామ్మోహన్ నాయుడు వివరించారు. ఉ త్తరాంధ్ర కలలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెక్కలిచ్చారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు అల్లూరి నడిచిన ప్రాంతం.. ఉత్తరాంధ్ర. ఈ విమానాశ్రయం ఏపీకి పవర్ ఇంజిన్‌గా మారుతుంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకం కాబోతోంది. ఏపీ అభివృద్ధికి మోదీ పూర్తి సహకారం అందిస్తున్నారు. నమో సహకారంతోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సహజవనరులు సమృద్ధిగా ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్ర. ఈ ప్రాంతం నుంచి వలసలు తగ్గుతాయి. ఎర్రబస్సు రాదన్నచోట ఎయిర్‌పోర్టు వచ్చింది.. మన ప్రధాని మోదీ వచ్చారు. శరవేగంగా విమానాశ్రయం నిర్మించిన జీఎంఆర్‌కు అభినందనలు' అని లోకేశ్ తెలిపారు.

# క్షమాపణలు కాదు...కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

### మోడీ క్షమాపణలపై అభిజిత్ దీప్కే ప్రశ్నలు

న్యూఢిల్లీ,ఆగస్ట్: విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రీల్‌లో మాత్రమే క్షమిస్తారా? లేక విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకుంటారా?' అంటూ ఆయన సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో, కొందరు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై ప్రధాని స్పందిస్తూ, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేశారు. తనను, తన తల్లిని దూషించిన వారిని తాను క్షమిస్తున్నానని, వారిని శిక్షించడం కంటే సరైన మార్గంలో నడిపించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వీడియోపై స్పందించిన అభిజీత్ దిప్కే, 'క్షమించామని చెప్పడం సరిపోదు. విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తారా?' అని ప్రశ్నించారు. అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక కెమెరామెన్‌పై అనుచిత పదజాలం ఉపయోగించిన వీడియోను ప్రస్తావిస్తూ, 'ఈ దేశంలో రెండు రకాల చట్టాలా? యువతకు ఒకటి, అధికార పార్టీకి మరొకటా?' అని విమర్శించారు. కాగా, ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన



ఆరోపణలతో నోయిడాకు చెందిన ఓ బాలికపై కేసు నమోదైంది (ఏజీని బిజీస ఓజీనిబిజీస ఔసనీబిబబి). తాజాగా ఆమె వీడి యో విడుదల చేసి దేశ ప్రజలకు, ప్రధానమంత్రికి క్షమా పణలు చెప్పింది. తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. కాగా, నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసుల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# సప్తసింధు 2026-సృజనాత్మక సంగమం

**సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్పం.. ఒకే వేదికపైకి**

**వారసత్వ పరిరక్షణలో యువతదే కీలక పాత్ర**

**ఆధునిక ఆవిష్కరణలతో అనుసంధానిస్తూ ముందడుగు వేయాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



భారతీయ సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్ప సంపద పరిరక్షణతో పాటు వాటిని భావితరాలకు చేరవేయడంలో యువతదే కీలక పాత్ర అని.. ఇందుకు దేశ చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ఆధునిక ఆవిష్కరణలతో అనుసంధానిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.
ఏఈ ఫౌండేషన్.. , స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ), విశ్వ బంధు ట్రస్ట్, ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ (ఐజీఎన్‌సీఏ) సంయుక్త భాగస్వామ్యంతో శనివారం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ)లో సప్త సింధు--2026: అమరావతి ఎడిషన్ ప్రారంభమైంది. సప్త నదుల విశిష్టత స్ఫూర్తితో దేశంలోని వివిధ ప్రాంతాల విద్యార్థులు, అధ్యాపకులు, వాస్తుశిల్పులు, కళాకారులు, పరిశోధకులు, సాంస్కృతిక రంగ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి నవ ఆలోచనల మేధోమథనం, సృజనాత్మకత, వారసత్వ పరిరక్షణకు ప్రోత్సాహం ఇవ్వడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు జరగనుంది. యువత సృజనాత్మకతను ప్రోత్సహించే ప్రత్యేక కార్యక్రమాలు, టెంపుల్ ఆర్కిటెక్చర్ పోటీలకు ఇది వేదికగా నిలిచింది. ఏఈ ఫౌండేషన్ డైరెక్టర్ సంగీత మిశ్రా, ఎస్‌పీఏ (విజయవాడ) డైరెక్టర్ డా. రమేష్ శ్రీకొండ, విశ్వబంధు ట్రస్ట్ ఫౌండర్ యమునా పాఠక్, ఐజీఎన్‌సీఏ రీజనల్ సెంటర్ - తిరుపతి రీజనల్ డైరెక్టర్ డా. కేటీవీ రాఘవన్ తదితరుల భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమం యువత సృజనకు కొత్త ఊపు తెచ్చింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రత్యేక అతిథిగా హాజరై విద్యార్థుల ఆర్కిటెక్చర్ కళా వైభవానికి ప్రతికలుగా నిలిచిన డిజైన్లను పరిశీలించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువ వాస్తుశిల్పులు, అధ్యాపకులు, కళాకారులు, పరిశోధకులు పరస్పర అనుభవాలను పంచుకోవడం ద్వారా కొత్త ఆలోచనలు, సృజనాత్మక దృక్పథాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. వాస్తుశిల్పం, వారసత్వ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి వంటి అంశాల్లో యువత సృజనాత్మకత దేశ భవిష్యత్తుకు దోహదపడుతుందని చెప్పారు. సప్త సింధు--2026.. కేవలం ఒక సదస్సు మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్పం, విద్య, యువత సృజనాత్మకతను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఓ గొప్ప వేదిక అని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.




## రైతులందరికి శుభవార్త

**పంటల బీమా నమోదు గడువు ఆగస్టు 15 వరకు పొడిగింపు**

**మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం**

జగ్గయ్యపేట, ఆగస్టు 1: ఖరీఫ్--2026 సీజన్‌కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (గ్రావీఖీద్) కింద వరి మినహా అన్ని నోటిఫై చేసిన పంటలకు పంటల బీమా నమోదు గడువును ఆగస్టు 15 వరకు పొడిగించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (ఖణజజ దీుఅని) చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. శనివారం జగ్గయ్యపేటలోని కృష్ణ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో కేంద్ర వ్యవసాయ శాఖ, బీమా సంస్థలతో సమన్వయం చేసి రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని గడువును పొడిగించడం రైతాంగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రైతులు పంటల బీమాను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పంటల బీమా రైతుకు ఒక భద్రతా కవచం లాంటిదని, అనుకోని పరిస్థితుల్లో పంట నష్టపోయినా రైతు కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. రుణగ్రహీతలు, రుణేతర రైతులు అనే తేడా లేకుండా ప్రతి అర్హ రైతు సాగు చేసిన ప్రతి ఎకరానికి ఆగస్టు 15లోపు పంటల బీమా నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకుతో అనుబంధంగా ఉన్న రైతులందరూ మా బ్యాంకు 59 శాఖలు, 425 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (గ్రాజూ) ద్వారా పంటల బీమా నమోదు చేసుకోవచ్చని నెట్టెం రఘురాం తెలిపారు.

## పేదల సామాజిక భద్రతకు ఎన్‌టీఆర్ భరోసా

**అర్హుల ఇంటికే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు.. పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు అనుగుణంగా పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల ఫలాలను అర్హుల ఇంటివద్దకే అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు అన్నారు.
శనివారం ఆటోనగర్ సమీపంలోని జేడీ నగర్‌లో జరిగిన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకం అమల్లో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,24,793 మంది లబ్ధిదారులకు రూ. 98.12 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, ఇతర లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఇంటిదగ్గరే పెన్షన్లు అందిస్తున్నట్లు వివరించారు. పంపిణీ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## భోజన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కొండపల్లి

**స్వయంగా కార్యకర్తలకు భోజనాలు వడ్డించిన మంత్రి**



విజయనగరం, ఆగస్టు 1 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి సభకు విచ్చేసిన గజపతినగరం నియోజకవర్గ ప్రజలకు ఏర్పాటు చేసిన భోజనాల స్థలాలను రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరిశీలించారు. శనివారం ప్రధానమంత్రి సభ పూర్తయిన అనంతరం మంత్రి నేరుగా కేవీఆర్ శ్రీ గోల్డెన్ సిటీ, కేవీఆర్ శర్వాణ్ నివాస్ ఎస్టేట్‌లకు వెళ్లి అక్కడ స్వయంగా మంత్రి ప్రజలకు భోజనాలు వడ్డించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించడంతో పాటు సభ విజయవంతం చేసినందుకు నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజలను అభినందించారు. గత వారం రోజులుగా కూటమి పార్టీల నాయకులు ఎంతో కష్టపడి ఈ సభ విజయవంతం కావడానికి కృషి చేశారంటూ మంత్రి వారిని కొనియాడారు. పండుగలా ఎంతో కోలాహలంగా సాగిన ఎయిర్‌పోర్ట్ ప్రారంభ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వేకువ ఝామునే బయలుదేరి మహిళలు, యువకులు అత్యంత ఉత్సాహంగా పాల్గొనడం ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రజలకు ఉన్న మక్కువను తెలియజేస్తోందన్నారు. ఉత్తరాంధ్రలోని సాధారణ ప్రజలు సైతం విమానాశ్రయంతో పాటు పలు పరిశ్రమలు ఉత్తరాంధ్రకు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడం తనకు ఆనందాన్నిస్తోందని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్, జిందాల్ లాంటి ఎన్నో సంస్థలను ఈ ప్రాంతంలో వచ్చేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వీసా బాండ్ కొనసాగించనున్న అమెరికా

**గరిష్ఠ బాండ్ పరిమితిని 20 వేల డాలర్లకు పెంపు**

**బాండ్ పరిధిలో భారత్ లేకపోవడంతో ఊరట**

వాషింగ్టన్,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ): గతంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన వీసా బాండ్ విధానాన్ని కొనసాగించేందుకు అమెరికా విదేశాంగ శాఖ నిర్ణయించింది. శాశ్వత ప్రాతిపదికన ఈ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయించింది. గతంలో నిర్వహించిన పైలట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో అమెరికా విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. విజిటర్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు ముందుగా 15 వేల డాలర్ల వరకూ బాండ్ సమర్పించాలంటూ ఏడాది క్రితం అమెరికా ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని తీసుకొచ్చింది. బీ-1 (బిజినెస్), బీ-2 (టూరిస్ట్) వీసాలకు దరఖాస్తు చేసుకునే వారు ఈ బాండ్ సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారులు ఈ బాండ్ సమర్పించాలా? వాద్దా? అనేది కాన్సులార్ ఆఫీసర్లు నిర్ణయిస్తారు. వీసా గడువులోపు విదేశీయులు అమెరికాను వీడితే ఈ మొత్తాన్ని తిరిగిచ్చేస్తారు. లేకపోతే డబ్బును కోల్పోవాల్సి ఉంటుంది. అక్రమ వలసలను నిరోధించేందుకు అమెరికా ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా దరఖాస్తుదారులు 5 వేలు, 10 వేలు లేదా 15 వేల డాలర్ల బాండ్స్‌ను సమర్పించేవారు. ప్రస్తుతం అమలు చేయనున్న విధానంలో మాత్రం 5 వేల బాండ్ ఆప్షన్‌ను అమెరికా తొలగించింది. అంతేకాకుండా, గరిష్ఠ బాండ్ పరిమితిని 20 వేల డాలర్లకు పెంచింది. ఏడాది పాటు పైలట్ ప్రాజెక్టు ఫలితాలను పరిశీలించిన అనంతరం ఈ విధానాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు అమెరికా విదేశాంగ శాఖ నిర్ణయించింది. ఆగస్టు 3 నుంచి ఇది అమల్లోకి రానుంది. మొత్తం 50 దేశాల వారికి ఈ బాండ్ విధానం వర్తిస్తుందని అమెరికా తెలిపింది. అయితే, ఈ జాబితాలో భారత్ లేకపోవడంతో ఇండియన్స్‌కు ఉపశమనం దక్కింది. అయితే, ఈ విధానాన్ని వలసదారుల హక్కుల కార్యకర్తలు, సంస్థలు మాత్రం విమర్శిస్తున్నాయి. బాండ్ భారంగా మారి అర్హులైన వారు అమెరికాకు దూరమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నాయి.



## గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

**నీళ్లు మళ్లించే ఎపి కుట్రలు వేగమయ్యాయి**

**టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపణ**

హైదరాబాద్,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ): గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హక్కులను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాను అడ్డుకునేలా ఎత్తుగడలు వేస్తోందని విమర్శించారు. తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో గోదావరి జలాలను మళ్లించే కుట్రలు వేగవంతమయ్యాయని ఆరోపించారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను ప్రశ్నిస్తూ ఫిర్యాదులు చేయడం ద్వారా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) కూడా ఆంధ్రప్రదేశ్ వైఖరికి అనుగుణంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గోదావరి నదిలో తెలంగాణకు 964 టీఎంసీల జలాలపై హక్కు ఉందని, ట్రిబ్యునల్ రక్షణ కలిగిన కేటాయింపులు చెల్లవని పేర్కొంటూ తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కోరడం తెలంగాణ హక్కులను కాలరాయడమేనని కవిత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వకుండా, తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరువలో ఎల్లంపల్లి

**సందర్శకులను అనుమతించని అధికారులు**

కరీంనగర్,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో హాజీపూర్ మండలంలోని గుడిపేట సమీపంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టు అందాలను వీక్షించి ఆనందించాలనుకునే సందర్శకులకు మాత్రం నిరాశే ఎదురవుతోంది. గేట్ల ఎత్తివేత నేపథ్యంలో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వెళ్లే మార్గంలో గుడిపేట చేపల మార్కెట్ వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి ఎవరినీ అనుమతించడంలేదు. దీంతో ప్రాజెక్టు చూసేందుకు వచ్చిన సందర్శకులు అసహనంతో వెనుదిరిగిపోతున్నారు. దీంతో స్థానికులు పర్యాటకులు పోలీసులు, నీటిపారుదల శాఖల తీరుపై మండిపడుతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం అనంతరం అవతలి వైపున ఉన్న పెద్దపల్లి జిల్లాకు చిన్న వాహనాల రాకపోకలకు అనుమతులు ఇవ్వడంతో ఈ మార్గం ద్వారా ప్రతి రోజు వందలాది మంది ప్రయాణిస్తున్నారు. రామగుండంలోని ఎన్టీపీసీకి విధులకు హాజరయ్యే ఉద్యోగులు కూడా ఈ మార్గాన్నే ఎక్కువగా వినిగియోస్తుంటారు.

## ఆపరేషన్ ముస్కాన్‌తో పిల్లలకు విముక్తి

**వెట్టి, బిక్షాటనల నుంచి 644మంది బాలలకు రక్షణ**

హైదరాబాద్,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ): సైబరాబాద్ పోలీసులు నిర్వహించిన 'ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా ముగిసింది. జులై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన పోలీసులు.. మొత్తం 664 మంది చిన్నారులను రక్షించారు. వీరిలో 644 మంది బాలురు, 20 మంది బాలికలు ఉన్నారు. ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా తెలంగాణకు చెందిన 162 మంది చిన్నారులను రెస్క్యూ చేయగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన 502 మంది చిన్నారులను గుర్తించారు. ఆపరేషన్‌లో భాగంగా సైబరాబాద్ పోలీసులు ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పరిశ్రమలు, కంపెనీలు, దుకాణాలు, హోటళ్లు, నిర్మాణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. తనిఖీల్లో బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న పిల్లలను, ర్యాగ్ పికింగ్‌తో, ఇతర ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను గుర్తించి రక్షించారు. రక్షించిన చిన్నారుల వివరాలను దర్పణ్ యాప్‌లో పోలీసులు నమోదు చేశారు. తప్పిపోయిన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చే లక్ష్యంతో పోలీసులు ఆపరేషన్ ముస్కాన్ చేపట్టారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చిన్నారుల భద్రతే లక్ష్యంగా నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు సైబరాబాద్ పోలీసులు వెల్లడించారు.




## రూ.13.24 లక్షల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం

### ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లు అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 1**

హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) అధికారులు హుస్సేనీఆలం పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో మాదకద్రవ్యాల సరఫరా ముఠాను ఛేదించి ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.13.24 లక్షల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన వారిలో హైదరాబాద్‌కు చెందిన మొహమ్మద్ సైఫ్ (31), ముంబైకి చెందిన సమీర్ బాబూభాయ్ వాఘేలా (25) ఉన్నారు. ముంబై నుంచి హైదరాబాద్‌కు మాదకద్రవ్యాలను తరలించిన వ్యక్తిగా సమీర్‌పై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిందితుల వద్ద నుంచి 120 గ్రాముల హైడ్రోపోనిక్ గంజాయి (ఓజీ), ఐదు గ్రాముల కొకైన్, 27 ఎల్ఎస్‌డీ బ్లాట్లు, రెండు మొబైల్ ఫోన్లు, ఒక మారుతి సుజుకి బలెనో కారు స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో ముంబైకి చెందిన పరారీలో ఉన్న ఆదిత్య అనే వ్యక్తి నుంచి సైఫ్ మాదకద్రవ్యాలు కొనుగోలు చేసి, సమీర్ ద్వారా హైదరాబాద్‌కు తరలించినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం నగరంలో ఉన్న వినియోగదారులకు వాటిని అధిక ధరలకు విక్రయించి విలాసవంతమైన జీవనం గడుపుతున్నట్లు వెల్లడైంది. ఈ కేసులో మరికొందరి ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ పిల్లల కార్యకలాపాలను తల్లిదండ్రులు నిశితంగా గమనించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు హామీ ఇచ్చారు.



## ఆగస్టు 10న దళిత క్రైస్తవుల 'నిరసనదినం' పాటించాలని పిలుపు

### కలెక్టరేట్‌ల వద్ద వినతిపత్రాల సమర్పణకు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి

**సూర్యాపేట, ఆగస్టు 1**

దేశంలోని రిజర్వేషన్, సంక్షేమ వ్యవస్థలో మతపరమైన వివక్షను నిరసిస్తూ ఆగస్టు 10న దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలు " నిరసనదినం" పాటించాలని తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు బిషప్ సి.హెచ్. సాల్మాన్ రాజు, జిల్లా పాస్టర్స్ చైర్మన్ రెవ. డా. శాంసన్ మామిడి, రెవ. బి. జోవహర్ పాల్, బ్రదర్ మీసాల ప్రభుదాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ఆగస్టు 10 ఉదయం 10.30 గంటలకు క్రైస్తవులు, పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని శాంతియుతంగా వినతిపత్రాలు సమర్పించాలని కోరారు. డినామినేషన్‌లకు అతీతంగా క్రైస్తవులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 1950 ఆగస్టు 10న అప్పటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఉత్తర్వుపై సంతకం చేశారని, ఆ ఉత్తర్వు ప్రకారం తొలుత హిందూ మతాన్ని ఆచరించే వారికే షెడ్యూల్డ్ కుల హోదా వర్తించేలా నిబంధన తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం 1956లో సిక్కులు, 1990లో బౌద్ధులను ఆ జాబితాలో చేర్చినా, క్రైస్తవ, ఇస్లాం మతాల్లోకి మారిన దళితులకు ఎస్సీ హోదా ఇప్పటికీ కల్పించలేదని పేర్కొన్నారు. దీంతో విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ ప్రయోజనాలు దళిత క్రైస్తవులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు రెవ. డా. జలగం జేమ్స్, సీనియర్ పాస్టర్ రెవ. గుంటూరు బాబురావు, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ గండమళ్ల ప్రేమ్ కుమార్, పాస్టర్ పెరుమాళ్ల ప్రసన్న కుమార్, రెవ. తడంకి కిరణ్ బాబు, రెవ. పుల్లూరు బోయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు యువకుల దుర్మరణం

**చిలుకూరు, ఆగస్టు 1 :**



సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల పరిధిలోని కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన గడ్డం లోకేష్ (19), ఎన్టీఆర్ జిల్లా షేర్ మహ్మద్‌పేటకు చెందిన చల్లా అనిల్ (20) వరుసకు బావా--బామ్మర్దులు. వీరిద్దరూ మఠంపల్లి మండలంలో ఓ కుటుంబ కార్యక్రమానికి హాజరై ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా, చిలుకూరు గ్రామ పరిధిలోని జానకినగర్ స్టేజీ సమీపంలో బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న చిలుకూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు లోకేష్ తండ్రి నాగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మోహన్ తెలిపారు.

# సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితాకు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సిద్ధం

**హైదరాబాద్, ఆగస్టు 1 :**

హైదరాబాద్‌కు చెందిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ దేశంలో సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎస్ఎస్ఈ)లో జాబితా కానున్న అరుదైన లాభాపేక్షలేని సంస్థల్లో ఒకటిగా నిలవడానికి సిద్ధమవుతోంది. పారదర్శకత, సామాజిక ప్రభావం ఆధారిత నిధుల సమీకరణ దిశగా ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు. హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రిలో ఈక్విప్ సోషల్ ఇంపాక్ట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "సీఎస్ఆర్ మీట్స్ ది సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్: ఎ జర్నీ అహెడ్" అనే అవగాహన సదస్సులో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా భారత కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) విధాన రూపకర్తల్లో ఒకరిగా పేరు గాంచిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ భాస్కర్ చటర్జీ మాట్లాడుతూ, దేశంలో సీఎస్ఆర్ వ్యయం ఊహించిన దానికంటే ఎంతో వేగంగా పెరిగిందన్నారు. సీఎస్ఆర్ నిబంధనలు అమల్లోకి వచ్చినప్పుడు సుమారు 8 వేల కంపెనీలు ఏటా రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తాయని భావించామని, ప్రస్తుతం 30 వేలకుపైగా కంపెనీలు ప్రతి ఏడాది రూ.40 వేల కోట్లకు పైగా సీఎస్ఆర్ నిధులను వెచ్చిస్తున్నాయని తెలిపారు. మరో మూడేళ్లలో ఈ వ్యయం రూ.75 వేల కోట్లకు చేరుకుని, అనంతరం రూ.లక్ష కోట్ల మార్కును దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రాధాన్యత కూడా రోజురోజుకూ పెరుగుతోందని, కంపెనీలు తమ వార్షిక సీఎస్ఆర్ వ్యయంలో 10% వరకు జీరో కూపన్ జీరో ప్రిన్సిపల్ (ZCZP) సాధనాల ద్వారా సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టుబడులు పెట్టవచ్చని ఆయన వివరించారు.




గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి మాట్లాడుతూ, సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా కావడం కేవలం నిధుల సమీకరణ కోసం కాదని, సంస్థ పాలన, నిబంధనల అమలు, పారదర్శకత, సామాజిక ప్రభావాన్ని మరింత బలోపేతం చేసే సంస్థాగత మార్పుకు ఇది నాంది పలుకుతుందని చెప్పారు. ఫౌండేషన్ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలను కూడా ప్రకటించింది. ఇందులో ప్రివెంటివ్ ఆంకాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్లు, వెనుకబడిన వర్గాలకు డిజిటల్ ఆరోగ్య సేవల వేదికలు, క్యాన్సర్ నివారణపై మరింత పరిశోధన చేపట్టనున్నట్లు వెల్లడించింది. సాంప్రదాయ దాతృత్వం నుంచి పారదర్శక పాలన, ఫలితాల ఆధారిత సామాజిక పెట్టుబడుల దిశగా భారత్ అడుగులు వేస్తోందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

# సర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలి

### 36వ వార్డులో ఓటర్ల సవరణ ప్రక్రియను పరిశీలించిన పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట, ఆగస్టు 1 :**



ప్రజాప్రతినిధులు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని మాజీ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని 36వ వార్డులో జిల్లా కాంగ్రెస్ నాయకుడు పారుఖ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒక మతానికి చెందిన ఓటర్లను లక్ష్యంగా చేసుకుని సవరణ ప్రక్రియను ప్రారంభించిందని ఆరోపించారు. అయితే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాంటి ప్రయత్నాలు సఫలం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. ఏ మతానికి చెందిన వారైనా, ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా అర్హులైన ప్రతి ఓటరి హక్కు పరిరక్షించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, పట్టణ ప్రాంతాల్లో కూడా అదే స్థాయిలో పూర్తి చేసేందుకు అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, అరవింద్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బీఎల్‌వో కవిత నాగయ్య, అబ్బాస్, సమీర్, అజయ్, చందన్, సతీష్, జమున, సత్యవతి, ప్రశాంత్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కోఆర్డినేటర్ చైతన్య

**సూర్యాపేట, ఆగస్టు 1 :**



ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం (డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా సమాజానికి పెను ముప్పుగా మారిందని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ముఖ్యంగా నేటి కాలంలో బాలికలు, యువతులు సోషల్ మీడియా వినియోగం, కొత్త పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాలు, ఉపాధి పేరుతో మోసపూరిత వాగ్దానాలు చేసే అపరిచితులను నమ్మవద్దని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 181 మహిళా హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ వంటి సేవలను అవసరమైనప్పుడు వినియోగించుకోవాలని వివరించారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా అధికారులకు వెంటనే తెలియజేయాలని విద్యార్థులకు ఆమె సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్, ఎన్‌టీఎస్ భవ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో మానవ అక్రమ రవాణాపై చైతన్యం పెంపొందించడంలో దోహదపడింది.

# రైల్వే ఉద్యమ కార్యాచరణపై మూడు కీలక తీర్మానాలు

### ఢిల్లీకి ప్రతినిధి బృందం పంపాలని నిర్ణయ

**సూర్యాపేట, ఆగస్టు 1 :**

సూర్యాపేట రైల్వే సాధన సమితి కార్యాలయంలో శనివారం దేగల జనార్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైల్వే ఉద్యమాన్ని తదుపరి దశకు తీసుకెళ్లేందుకు మూడు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సోమవారం రైల్వే ఉద్యమ కరపత్రాన్ని అధికారికంగా ఆవిష్కరించాలని సమావేశం నిర్ణయించింది. అలాగే ఇప్పటికే ప్రజల నుంచి సేకరించిన 10 వేల సంతకాల పత్రాలను బైండింగ్ చేయించి, వాటిని కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ఢిల్లీలో స్వయంగా అందజేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు. ఆదివారం కోదాడలో రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో విస్తృత సమావేశాన్ని నిర్వహించి ఉద్యమ కార్యాచరణపై చర్చించాలని, కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసేందుకు ప్రత్యేక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. రైల్వే లైన్ సాధన కోసం ప్రజల మద్దతును మరింత విస్తృతం చేస్తూ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైల్వే సాధన సమితి కో-కన్వీనర్ రాచూరి ప్రతాప్, గౌరవ సలహాదారు లింగంపల్లి భద్రయ్య, సమన్వయకర్త బిక్కుమల్ల ఉపేందర్, కన్వీనింగ్ కమిటీ సభ్యులు నల్లపాటి అప్పారావు, సముద్రాల రాంబాబు, అక్కినేపల్లి రాము, కె. మంజుల, మహంకాళి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.




## వర్సిటీ పోస్టుల్లో బీసీలకు 60% రిజర్వేషన్ కల్పించాలి

**హైదరాబాద్, ఆగస్టు 1 :**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో భర్తీ చేయనున్న అధ్యాపక, బోధనేతర పోస్టుల్లో కనీసం 60 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని బీసీ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. జేఎన్‌టీయూ హైదరాబాద్ రిజిస్ట్రార్‌గా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయలక్ష్మిని పదవిలోనే కొనసాగించాలని కూడా బీసీ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఆమె పాలనలో విశ్వవిద్యాలయ పరిపాలన సమర్థవంతంగా సాగుతోందని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకుని విశ్వవిద్యాలయ నియామకాల్లో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు.

# జిల్లాలో ముగిసిన 12వ విడత 'ఆపరేషన్ ముస్కాన్'

**127 మంది బాలల గుర్తింపు.. 90 కేసుల నమోదు**



**సూర్యాపేట, ఆగస్టు 1 :**
సూర్యాపేట జిల్లాలో జూలై నెల పొడవున నిర్వహించిన 12వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో మొత్తం 127 మంది బాలబాలికలను గుర్తించి రక్షించినట్లు జిల్లా ఎస్పీ కె. నరసింహ (ఐపీఎస్) తెలిపారు. బాలలను వెట్టిచాకిరి, నిరాదరణకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ ముగింపు సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా పోలీసులతో పాటు మహిళా శిశు సంక్షేమ, బాలల రక్షణ, కార్మిక, రెవెన్యూ, వైద్య తదితర శాఖల సమన్వయంతో నెలరోజుల పాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 90 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రక్షించిన 127 మంది పిల్లల్లో తెలంగాణకు చెందిన 56 మంది (52 మంది బాలురు, 4 మంది బాలికలు), ఇతర రాష్ట్రాలకు చెందిన 71 మంది (65 మంది బాలురు, 6 మంది బాలికలు) ఉన్నారని వెల్లడించారు. వీరిని గుర్తించి అవసరమైన సంరక్షణ కల్పించిన అనంతరం తల్లిదండ్రులు, సంరక్షకులకు అప్పగించినట్లు తెలిపారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. బాలల రక్షణ కోసం జిల్లాలో నిరంతర తనిఖీలు కొనసాగిస్తామని, వెట్టిచాకిరికి గురిచేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలకు ఉచిత విద్య, వసతి వంటి ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత చదువులు అభ్యసించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్‌లో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా బాలల రక్షణ విభాగం, ఇతర శాఖల అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్‌రాజ్, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మగ్దూం అలీ, మహిళా ఎస్‌ఐలు మౌనిక, నీలిమ, బాలల సంరక్షణ అధికారులు, కార్మిక శాఖ అధికారులు, ముస్కాన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలతో మానవ అక్రమ రవాణాకు కొత్త రూపం



**హైదరాబాద్, ఆగస్టు 1 :**
సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా మధ్య పెరుగుతున్న సంబంధంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆన్‌లైన్ నేర కార్యకలాపాల కోసం జరుగుతున్న మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం, న్యాయవ్యవస్థ, పోలీసు శాఖ, పౌర సమాజ సంస్థలు పరస్పర సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజ్వల సంస్థ తెలంగాణ ప్రభుత్వం, ఇతర కీలక సంస్థల సహకారంతో శనివారం హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సదస్సు నిర్వహించింది. ఈ సదస్సుకు న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయ సేవా సంస్థల ప్రతినిధులు, అభివృద్ధి రంగ నిపుణులు, మానవ అక్రమ రవాణా బాధితులు సహా 500 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన కోసం ప్రజ్వల సంస్థ చేపట్టిన 30 ఏళ్ల సేవలను కూడా ఈ సందర్భంగా స్మరించుకున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్ సదస్సును ప్రారంభించగా, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌషుమి భట్టాచార్య, తెలంగాణ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వీడియో సందేశం ద్వారా మానవ అక్రమ రవాణాను ఎదుర్కొనేందుకు చట్టపరమైన, సంస్థాగత వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా జస్టిస్ కోటీశ్వర్ సింగ్ మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా స్వరూపం మారుతోందని, ముఖ్యంగా ఆన్‌లైన్ సైబర్ మోసాల కోసం బలవంతంగా వ్యక్తులను నేర కార్యకలాపాల్లోకి నెట్టే కొత్త ధోరణులను అరికట్టేందుకు అన్ని వ్యవస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జస్టిస్ మౌషుమి భట్టాచార్య మాట్లాడుతూ, బాధితుల గౌరవాన్ని పునరుద్ధరించేలా, వారి మానసిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని న్యాయ ప్రక్రియ సాగాలని సూచించారు. రాష్ట్ర హోం శాఖ ప్రధాన కార్యదర్శి శిఖా గోయెల్ తెలంగాణలో అమలవుతున్న సమగ్ర మానవ అక్రమ రవాణా నిరోధక వ్యవస్థను వివరించడంతో పాటు, సైబర్ పోలీసింగ్ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. సదస్సులో తెలంగాణ ప్రతిపాదిత యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పాలసీ, సైబర్ మోసాల కోసం జరుగుతున్న బలవంతపు నేర కార్యకలాపాలకు సంబంధించిన మానవ అక్రమ రవాణా, జాతీయ బాధితుల రక్షణ ప్రణాళిక వంటి అంశాలపై సాంకేతిక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా "ట్రాప్డ్ బిహైండ్ ది స్కామ్" అనే డాక్యుమెంటరీని ప్రదర్శించగా, బాధితుల అనుభవాలు, "మృగతృష్ణ" అనే సాంస్కృతిక ప్రదర్శన ద్వారా మానవ అక్రమ రవాణా వాస్తవ పరిస్థితులు, బాధితుల పోరాట స్ఫూర్తిని ఆవిష్కరించారు.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కొని పోరాడాలి: ఏఐటీయూసీ

**సూర్యాపేట, ఆగస్టు 1 :**
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ఎదుర్కొని కార్మిక వర్గమంతా ఐక్యంగా పోరాడాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిధికా ఇన్ హోటల్‌లో నిర్వహించిన ఏఐటీయూసీ జిల్లా మూడో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 31 అనుబంధ సంఘాలు, 10 రాష్ట్ర స్థాయి సంఘాలతో కలిసి సుమారు ఐదు వేల మంది సభ్యులతో ఏఐటీయూసీ బలమైన కార్మిక సంఘంగా పనిచేస్తోందని తెలిపారు. కార్మికులు గతంలో పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని బలహీనపరుస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక చట్టాల్లో మార్పులు చేస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సమ్మె చివరి ఆయుధమని, అలాంటి సమ్మెలను కూడా చట్టవిరుద్ధంగా ప్రకటించి కార్మిక నాయకులను జైలుకు పంపడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పోరాటాల ఫలితంగానే ఏర్పాటైందని గుర్తు చేశారు. ఇదే తరహాలో హమాలీ కార్మికులు, ఆటో కార్మికుల కోసం కూడా సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ పరిమితులను (సీలింగ్) ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.




# పశుసంవర్ధక శాఖ అధికారికి ఘన వీడ్కోలు




**సూర్యాపేట, ఆగస్టు 1 :**
పశుసంవర్ధక శాఖలో దీర్ఘకాలం విశిష్ట సేవలు అందించిన అధికారి శ్రీనివాసరావు పదవీ విరమణ పొందిన సందర్భంగా శాఖ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల అంకితభావంతో శ్రీనివాసరావు అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. జిల్లాలో పశుసంవర్ధక రంగ అభివృద్ధికి, పశుపాలక రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితమంతా సహోద్యోగులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాఖ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. సన్మానానికి స్పందించిన శ్రీనివాసరావు మాట్లాడుతూ, తన సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహోద్యోగులు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగుతానని చెప్పారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అందించిన ప్రోత్సాహం, సహకారం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. బి. శ్రీనివాసరావు, డా. చిట్టి అంజలప్ప, డా. పురంధర్ రావు, డా. కిరణ్ కుమార్, డా. జైన్, రూప్‌కుమార్, కిషోర్, సహాయ సంచాలకులు, పశువైద్య అధికారులు, శాఖ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొని శ్రీనివాసరావుకు శాలువా కప్పి, స్మారక చిహ్నం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# కేసారం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు వెంటనే నల్లా కనెక్షన్లు ఇవ్వాలి

**మున్సిపల్ కమిషనర్‌కు డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల సంఘం వినతి**

**సూర్యాపేట, ఆగస్టు 1 :**
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కేసారం ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు వెంటనే మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు కల్పించాలని డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల సంఘం అధ్యక్షురాలు ఆశ మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. శనివారం లబ్ధిదారులతో కలిసి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వరకు ఇప్పటికే మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేసినప్పటికీ ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వకపోవడంతో తాగునీటి సమస్య నెలకొన్నదని తెలిపారు. నల్లా కనెక్షన్లు లేకపోవడంతో లబ్ధిదారులు ఇండ్లలోకి వెళ్లి నివాసం ఉండలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్లు మంజూరు చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రఫీ, రవి, పావని, రేణుక, సుశాంత్, ఎలమంచి, కుక్కడపు సైదమ్మ, అనసూయ, మౌనిక, సునీత, రహిమ, సాత్విక, కౌసల్య, రమణ తదితర లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రాజకీయ కక్షతోనే పదేళ్లు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు: కోమటిరెడ్డి

**నల్లగొండ, ఆగస్టు 1 :**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ ప్రాజెక్టును పదేళ్ల పాటు నిర్లక్ష్యం చేసిందని, దీంతో నల్లగొండ జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. శనివారం నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలో పర్యటించిన సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యి ఉంటే నల్లగొండ జిల్లా వరుస కరువుల బారిన పడాల్సిన పరిస్థితి వచ్చేదే కాదన్నారు. "2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి, నల్లగొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. అదే నా మిషన్. దానిని తప్పకుండా సాధిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పూర్తి సహకారం అందిస్తున్నారని, ప్రాంత అభివృద్ధి పట్ల తన నిబద్ధతను ముఖ్యమంత్రి గౌరవిస్తున్నారని కోమటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శలు గుప్పించిన మంత్రి, శాసనసభకు హాజరుకాకపోయినా జీతభత్యాలు తీసుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ప్రజలు మళ్లీ అధికారాన్ని అప్పగిస్తారని భావించడం భ్రమేనన్నారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న రాజకీయ వ్యాఖ్యలను కూడా ఆయన కొట్టిపారేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూడా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ సాధిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.



# కోదాడ మండల మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కోదాడ, ఆగస్టు 1 :**
సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ విస్తరణ కార్యక్రమంలో భాగంగా కోదాడ మండల నూతన కమిటీని శనివారం గణపవరం జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మిర్యాల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కుంటిగొర్ల రవీందర్, కోశాధికారిగా సయ్యద్ రఫీ, ఉపాధ్యక్షుడిగా అన్నెం వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా మిర్యాల హరీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే అసోసియేషన్ లక్ష్యమని తెలిపారు. త్వరలో అన్ని మండల కేంద్రాల్లో మెగా మోడ్రన్ కబడ్డీ టోర్నమెంట్లు నిర్వహించి, వాటి ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు అంచూరి శ్రీధర్ రెడ్డి, గుండ్లపల్లి రవి (పీడీ), కుంటిగొర్ల బసవయ్య, కొప్పుల సత్యనారాయణ రెడ్డి, బండారు ముడియాల నరేష్ రెడ్డి, బండారి వీరేష్, రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారుడు ఉప్పాల నరేష్ తో పాటు పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పాఠశాల ప్రారంభం

- ఆరోగ్య పాఠశాల, సీసీ కెమెరాల ప్రారంభోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాజర్షిషా
- ఆరోగ్య అవగాహనపై పాటలు, నాటికలు



**ఆదిలాబాద్, ఆగస్టు 1 ::**

ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్కే కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్య పాఠశాల, సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, అధికారులు ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలోని అంశాలపై పాటలు, ప్రసంగాలు, నాటికల ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు, పరిశుభ్రతపై చైతన్యం పెంపొందించే కార్యక్రమాలను కలెక్టర్ అభినందించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థుల భద్రత, పాఠశాల నిర్వహణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను కలెక్టర్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, దాతల సహకారం విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో దోహ దపడుతుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం కూడా సమా నంగా ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఆరో గ్యకరమైన వాతావరణం, పరిశుభ్రత, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, కౌన్సిలర్లు రజిత, మాస్కర్ నాక్సేన్, ఆరోగ్య పాఠశాల పర్యవేక్షకులు అజయ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సాధన, పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు నవీన్ యాదవ్, ఏపీసీ చైర్‌పర్సన్ రజియా సుల్తానా, దాతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలనీ వాసులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాలో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలు

### అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, ధర్నాలకు నిషేధం

**సూర్యాపేట, ఆగస్టు 1 :**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనల నివారణ కోసం ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ, సెక్షన్ 30 అమల్లో ఉన్న కాలంలో డీఎస్పీ లేదా అంతకంటే పై స్థాయి అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు లేదా ప్రజలు పెద్ద సంఖ్యలో గుమికూడే కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. అలాగే కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు లేదా ఇతర నిషేధిత ఆయుధాలను కలిగి ఉండడం, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అధిక శబ్దం చేసే డీజేలు, లౌడ్‌స్పీకర్లు, ప్రచార రథాలు, మైకులు తదితర ధ్వని పరికరాల వినియోగానికి కూడా అనుమతి ఉండదని పేర్కొన్నారు. చట్టబద్ధమైన అనుమతులు పొందిన కార్యక్రమాలకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఎలాంటి బహిరంగ కార్యక్రమం నిర్వహించాలన్నా సంబంధిత అధికారులకు ముందుగానే దరఖాస్తు చేసి అనుమతి పొందాలని ఎస్పీ సూచించారు. సెక్షన్ 30 నిబంధనలను ఉల్లంఘించిన వారిపై పోలీస్ యాక్ట్ ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరిస్తూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కోర్టులో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలి

### జడ్జిమెంట్ డే సందర్భంగా తల్లమల్ల హసేన్ డిమాండ్

**సూర్యాపేట, ఆగస్టు 1 :**

సూర్యాపేట జిల్లా కోర్టులో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కేసుల సత్వర విచారణ కోసం ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టును ఏర్పాటు చేయాలని జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జడ్జిమెంట్ డే సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలుపుతూ, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు దపుకు మల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో కోర్టు సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కోర్టుల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీలు), గవర్నమెంట్ ప్లీడర్లు (జీపీలు) నియామకాలలో ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సూర్యాపేట జిల్లా కోర్టులో ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టును ఏర్పాటు చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జడ్జిమెంట్ డేను పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో చిప్పలపల్లి చిరంజీవి, మీసాల శ్రీను, మందుల శ్రీను, దపుకు వంశీ, ఎమ్మార్పీఎస్ నాయకులు యాతాకుల రాజన్న మాదిగ, చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




## ధర్మం గెలిచిన రోజు: ఎమ్మార్పీఎస్ వేడుకలు

**సూర్యాపేట, ఆగస్టు 1 :**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సామాజిక న్యాయ ఉద్యమ విజయానికి నిదర్శనమని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్ అన్నారు. జడ్జిమెంట్ డే సందర్భంగా శనివారం సూర్యాపేటలో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దప్పుకు మల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా సాగిన ఉద్యమానికి సుప్రీంకోర్టు తీర్పు గుర్తింపుగా నిలిచిందని పేర్కొన్నారు. ఉద్యమానికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, సామాజిక న్యాయం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి చిన్న శ్రీరాములు, యాతాకుల రాజన్న మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, ఏపూరి రాజు మాదిగ, అడ్వకేట్ జలగం జ్యోతి, మీసాల శ్రీనివాస్, చిప్పలపల్లి చిరంజీవి, మందుల శ్రీనివాస్, బొడ్డు విజయ్ కుమార్, మేడి కృష్ణ మాదిగ, చెరుకుపల్లి కిరణ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.. మరొకరి పరిస్థితి విషమం

**సూర్యాపేట, ఆగస్టు 1**



సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలోని కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై సీతారామపురం స్టేజి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య నరసింహ (19), ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న యువకుడు, అక్కడికక్కడే తీవ్రంగా గాయపడ్డాడు. అలాగే భోజ్య తండాకు చెందిన గుగులోతు గోపిరాములు అలియాస్ కొండ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఇద్దరినీ హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు భూక్య నరసింహ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గుగులోతు గోపిరాములు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విక్రమ్-1 రాకెట్ ప్రయోగంలో కీలక పాత్ర పోషించిన గిరిజన యువకుడికి సన్మానం

**హుజూర్‌నగర్, ఆగస్టు 1 (మన దీపం):**



ప్రైవేట్ రంగంలో విజయవంతంగా నిర్వహించిన విక్రమ్-1 స్పేస్ రాకెట్ ప్రయోగంలో కీలక పాత్ర పోషించిన పాలకీడు మండలం దేవ్లా తండాకు చెందిన గిరిజన యువకుడు బానోతు బాలాజీని హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గిరిజన తండా నుంచి ఎదిగి అంతరిక్ష రంగంలో ప్రతిభ చాటిన బాలాజీ జిల్లా, రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. యువత కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, బాలాజీ విజయాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. బాలాజీకి శాలువా కప్పి అభినందనలు తెలిపిన సీఐ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొని బాలాజీని అభినందించారు.

## సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల, ఆగస్టు 1 :**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది భక్తులను భక్తిరసంలో ముంచెత్తేలా రెండు బ్రహ్మోత్సవాలను టీటీడీ నిర్వహించనుంది. వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు తొమ్మిది రోజుల పాటు వైభవంగా జరగనున్నాయి. అనంతరం అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందుగా సెప్టెంబర్ 14 సాయంత్రం అంకురార్పణ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు వివిధ వాహన సేవలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తిరుమలకు తరలి వచ్చే అవకాశం ఉన్నందున, వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లను టీటీడీ చేపట్టనుంది.

## యూనిఫాంల పంపిణీ వేగవంతం చేయాలి

**పెద్దపల్లి, ఆగస్టు 1 :**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి తొలి జత యూనిఫాంలను ఆగస్టు 15 నాటికి తప్పనిసరిగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాల యూనిఫాంల కుట్టింపు, పంపిణీ, స్వయం సహాయక సంఘాల పనితీరుపై సెర్ప్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను నిర్ణీత గడువులోగా అందించేలా అన్ని చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులకు ఇప్పటికే యూనిఫాంల పంపిణీ పూర్తయిందని పేర్కొంటూ, సమయానికి పనులు పూర్తి చేసిన స్వయం సహాయక సంఘాల మహిళలను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా ఎలాంటి జాప్యం లేకుండా యూనిఫాంలు అందించాలని స్పష్టం చేశారు. స్వయం సహాయక సంఘాల ఆర్థిక బలోపేతానికి బ్యాంక్ లింకేజ్ రుణాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ సంఘం కూడా నిరర్థక ఆస్తిగా మారకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, ప్రతి స్వయం సహాయక సంఘానికి రూ.15 లక్షలకు పైగా బ్యాంక్ లింకేజ్ రుణం అందేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామ సంఘం పరిధిలో కనీసం రెండు ఫామ్‌పాండ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలి ఇంటిలో ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలని చెప్పారు.



## ఆపరేషన్ ముస్కాన్-12లో 664 మంది చిన్నారుల రక్షణ

**హైదరాబాద్, ఆగస్టు 1 :**

సైబరాబాద్ పోలీసులు జూలై నెలలో నిర్వహించిన నెల రోజుల ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమంలో మొత్తం 664 మంది చిన్నారులను రక్షించారు. తప్పిపోయిన చిన్నారులను గుర్తించడం, బాల కార్మికులు, భిక్షాటన, చెత్త ఏరుకునే పనుల్లో ఉన్న చిన్నారులను రక్షించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టారు. ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఉప ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, మహిళా కానిస్టేబుళ్లు పరిశ్రమలు, దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో తనిఖీలు నిర్వహించారు. భిక్షాటన చేస్తున్న చిన్నారులను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టారు. రక్షించిన చిన్నారుల వివరాలను దర్పణ్ (ఆఖూ౯ాూచీ) పోర్టల్‌లో నమోదు చేశారు. రక్షించబడిన వారిలో తెలంగాణకు చెందిన 155 మంది చిన్నారులు ఉండగా, వీరిలో 152 మంది బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన 468 మంది చిన్నారులు ఉండగా, అందులో 451 మంది బాలురు, 17 మంది బాలికలు ఉన్నారు.




# 'శ్రీనివాస మంగాపురం' చిత్రానికి మిశ్రమ స్పందన..

## బాక్సాఫీస్ వద్ద నెమ్మదించిన కలెక్షన్లు!

హైదరాబాద్, ఆగస్టు 1 :

**'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం' భారీ అంచనాల నడుమ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ సినిమాపై విడుదలకు ముందు మంచి బజ్ నెలకొన్నప్పటికీ, థియేటర్లలోకి వచ్చాక మాత్రం ఆశించిన స్థాయి విజయాన్ని సాధించలేకపోయింది. తొలి రోజే ప్రేక్షకులు, సినీ విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన రావడంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది.**

ఈ చిత్రంతో ఘట్టమనేని జయకృష్ణ కథానాయకుడిగా పరిచయమయ్యారు. తొలి సినిమానే అయినప్పటికీ నటన, స్క్రీన్ ప్రెజెన్స్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లలో ఆయన మంచి మార్కులు సాధించారు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ ఈ సినిమాతోనే తెలుగు తెరకు పరిచయమైనప్పటికీ, ఆమె పాత్ర మరియు నటనపై ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లభించలేదు. సినిమా కథనం నెమ్మదిగా సాగడం, ద్వితీయార్థంలో సుదీర్ఘమైన సన్నివేశాలు ఉండటమే ప్రేక్షకులను కొంత నిరాశకు గురిచేసింది. దర్శకుడు అజయ్ భూపతి ఈసారి విభిన్నమైన కథాంశంతో ప్రయత్నించినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద బలమైన ముద్ర వేయడంలో వెనుకబడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన కేంద్రాల్లో తొలి రోజు నుంచే మార్నింగ్, మ్యాట్నీ షోల ఆక్యుపెన్సీ గణనీయంగా పడిపోవడం ట్రేడ్ వర్గాలను, డిస్ట్రిబ్యూటర్లను కలవరపెడుతోంది.

# మమ్ముట్టికి జోడీగా రేణు దేశాయ్?

హైదరాబాద్, ఆగస్టు 1 :

ఒకప్పుడు నటిగా తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న రేణు దేశాయ్ చాలా కాలం పాటు వెండితెరకు దూరంగా ఉన్నారు. దర్శకత్వం, రచన, సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించిన ఆమె ఇటీవల 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రంతో నటిగా మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. అయితే ఆ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోకపోవడంతో ఆమె పునరాగమనం పెద్దగా ప్రభావం చూపలేదు. అయినప్పటికీ నటనపై ఉన్న ఆసక్తిని కొనసాగిస్తూ, సాధారణ వాణిజ్య చిత్రాల కంటే నటిగా తన ప్రతిభను చాటుకునే బలమైన పాత్రలను మాత్రమే ఎంపిక చేసుకోవాలనే నిర్ణయంతో ముందుకు సాగుతున్నట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం రేణు దేశాయ్ తదుపరి ప్రాజెక్ట్‌పై సినీ పరిశ్రమలో ఆసక్తికర చర్చ సాగుతోంది. తమిళ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం లి'ఓం'లిలో ఆమె కీలక పాత్ర పోషించనున్నట్లు సమాచారం.





# 'కింగ్‌డమ్' విడుదలై ఏడాది పూర్తి..

## సోషల్ మీడియాలో నెటిజన్ల భిన్నాభిప్రాయాలు!

హైదరాబాద్, ఆగస్టు 1 :

**రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ థ్రిల్లర్ 'కింగ్‌డమ్' విడుదలై ఏడాది పూర్తైంది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయినప్పటికీ, ఏడాది పూర్తయిన సందర్భంగా సోషల్ మీడియాలో మరోసారి చర్చనీయాంశంగా మారింది.**

సుమారు రూ.130 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రాన్ని శ్రీలంక నేపథ్యంలోని యాక్షన్ డ్రామాగా తెరకెక్కించారు. ఇందులో అండర్‌కవర్ కాప్ 'సూరి' పాత్రలో విజయ్ దేవరకొండ కనిపించారు. అక్రమ ఆయుధాల రవాణా, క్రిమినల్ కార్టెల్, తప్పిపోయిన సోదరుడి కోసం చేసే అన్వేషణ చుట్టూ కథ సాగుతుంది. క్లైమాక్స్‌లో విజయ్ దేవరకొండ ద్విపాత్రాభినయం (డబుల్ రోల్) ట్విస్ట్ ప్రేక్షకులకు మంచి సర్‌ప్రైజ్ ఇచ్చింది. అద్భుతమైన విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు, విజయ్ మేకోవర్‌కు ప్రశంసలు దక్కినప్పటికీ.. నెమ్మదించిన కథనం, బలహీనమైన స్క్రీన్‌ప్లే కారణంగా సినిమా మిక్స్‌డ్ టాక్‌ను మూటగట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.82 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి బాక్సాఫీస్ వద్ద విజయాన్ని నమోదు చేయలేకపోయింది.

సినిమా విడుదలై ఏడాది పూర్తయిన సందర్భంలో 1YearForKingdom హ్యాష్‌ట్యాగ్ నెట్టింట ట్రెండ్ అవుతోంది. విజయ్ అభిమానులు సినిమాలోని గ్రాండ్ విజువల్స్, నేపథ్య సంగీతం, యాక్షన్ సీన్లను గుర్తుచేసుకుంటూ పోస్టులు పెడుతున్నారు.



## పాట చిత్రీకరణలో

# రష్మికకు గాయం

హైదరాబాద్, ఆగస్టు 1 (మన దీపం):

**ప్రముఖ నటి రష్మిక మందన్న సినిమా చిత్రీకరణ సందర్భంగా గాయపడ్డారు. ఓ పాట చిత్రీకరణలో భాగంగా డ్యాన్స్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆమెకు గాయమైనట్లు సినీ వర్గాలు తెలిపాయి.వైద్యులు పరీక్షించిన అనంతరం తుంటి భాగంలో బలమైన గాయమైనట్లు నిర్ధారించారు. గాయం పూర్తిగా నయం కావడానికి కనీసం ఆరు వారాల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు సమాచారం. ప్రస్తుతం రష్మిక మందన్న 'రణబాలి' చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన నటిస్తున్నారు. అలాగే మహిళా ప్రాధాన్యత కలిగిన 'మైసా' చిత్రంలోనూ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉన్న సమయంలో గాయపడటంతో ఆమె నటిస్తున్న సినిమాల చిత్రీకరణపై ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది. ఆరు వారాల పాటు విశ్రాంతి అవసరమవడంతో ఇప్పటికే ఖరారైన షూటింగ్ షెడ్యూళ్లలో మార్పులు జరిగే అవకాశముందని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. రష్మిక త్వరగా కోలుకుని మళ్లీ చిత్రీకరణలో పాల్గొనాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.**




# ఆగస్టులో థియేటర్ల సందడి.. ప్రేక్షకుల ముందుకు భారీ చిత్రాలు


హైదరాబాద్, ఆగస్టు 1 :

సినీ అభిమానులకు ప్రతి నెల కొత్త సినిమాలతో వినోదం అందుతూనే ఉంటుంది. ముఖ్యంగా భారీ చిత్రాల విడుదల కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. జూలై నెలలో విడుదలైన విజయ్ దళపతి నటించిన 'జననాయకన్', కిరణ్ అబ్బవరం నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' విజయవంతమైన నేపథ్యంలో, ఇప్పుడు ఆగస్టు నెలలో కూడా పలు క్రేజీ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన ఇండో-కొరియన్ హారర్ కామెడీ చిత్రం 'కొరియన్ కనకరాజు' ఆగస్టు 7న విడుదల కానుంది. టైటిల్, ప్రచార చిత్రాలతో ఇప్పటికే ఈ సినిమా ఆసక్తిని రేకెత్తించింది. ఇందులో రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, దక్ష నగార్కర్ ప్రత్యేక గీతంలో కనిపించనున్నారు. థమన్ స్వరాలు ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. తమిళ స్టార్ హీరో సూర్య నటించిన ద్విభాషా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో సూర్య కొత్త తరహా పాత్రలో కనిపించనున్నారు.

# రజనీకాంత్ నుంచి రాశీ ఖన్నాకు ప్రత్యేక ఆధ్యాత్మిక బహుమతి!

హైదరాబాద్, ఆగస్టు 1 :

సూపర్ స్టార్ రజనీకాంత్‌తో కలిసి నటిస్తున్న నటి రాశీ ఖన్నాకు షూటింగ్ ప్రారంభంలోనే ఊహించని బహుమతి దక్కింది. తలైవా స్వయంగా ఓ ఆధ్యాత్మిక పుస్తకాన్ని ఆమెకు కానుకగా అందించడంతో రాశీ ఖన్నా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో ప్రస్తుతం ఈ వార్త వైరల్‌గా మారింది. రజనీకాంత్ హీరోగా దర్శకుడు అశ్వత్ మారిముత్తు తెరకెక్కిస్తున్న 'ధర్మన్ -- ది డెడ్లీ డాక్టర్' చిత్రంలో రాశీ ఖన్నా కీలక పాత్రలో నటిస్తున్నారు. చిత్రీకరణ సమయంలో ఇద్దరి మధ్య ఆధ్యాత్మికత, జీవన విలువలపై చర్చ జరిగింది. ఆ సమయంలో రజనీకాంత్ ప్రముఖ ఆధ్యాత్మిక గ్రంథం 'లివింగ్ విత్ ది హిమాలయన్ మాస్టర్స్' గురించి ప్రస్తావించగా, తాను ఆ పుస్తకాన్ని ఇంకా చదవలేదని రాశీ తెలిపారు. దీంతో రెండు రోజుల వ్యవధిలోనే ఆ పుస్తకాన్ని స్వయంగా తెప్పించి ఆమెకు బహుమతిగా అందించారు.



"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467